పరిశ్రమలకోసం అందిన దరఖాస్తులను గడువుకు ముందే పరిష్కరించాలి

భూ సమస్యలపై వెంటనే జేసితో చర్చించాలి : కలెక్టర్

విశాలాంధ్ర- విజయనగరం: పరిశ్రమల స్థాపన కోసం సింగల్ డెస్క్ పోర్టల్ లో ఉన్న దరఖాస్తులను నిర్దిష్ట గడువుకు ముందే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. పరిశ్రమల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఈ విషయం లో ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఎక్కువగా భూ సమస్యలే తలెత్తుతున్నాయని, ఈ భూ సమస్యలన్నిటినీ ఏపి ఐఐసి అధికారులు సంయుక్త కలెక్టర్ తో చర్చించి వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. కొత్తవలస మండలం బీమాలి లో మాంగో జెల్లీ పరిశ్రమ కు కోల్డ్ స్టోరేజి కోసం ప్రైవేటు ల్యాండ్ ను 25 ఏళ్ళకు లీజ్ కు తీసుకోవడం జరుగుతోందని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పాపా రావు తెలిపారు. ఈ పరిశ్రమను నాబార్డ్ ద్వారా రుణ సహాయాన్ని అందించి ఎఫ్.పి.ఓ లకు మంజూరు చేసే అవకాశం ఉందేమో పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. భోగాపురం లో ఆక్వా పరిశ్రమకు వాటర్ పైప్ లైన్ సమస్యను త్వరగా పరిష్కరించాలని మత్స్య శాఖ జే.డి కు సూచించారు. భూ వివాదాలు, కోర్ట్ కేసు లు ఉన్న భూములకు అలినేషణ్ ప్రక్రియ పూర్తి చేసుకొని కోర్ట్ ఆర్డర్స్ కోసం సిద్ధంగా ఉండాలని , కోర్ట్ కేసు లని చెప్పి వదిలేకూడదని సూచించారు. ఈ సమావేశం లో జే.సి. మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, , జిల్లా అధికారులు, ఎ పి ఐ ఐ సి ప్రతినిధులు పాల్గొన్నారు.

తొలగించిన ఓట్లకు కారణాలు తెలియజేయాలి

రాజకీయ పక్షాల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం చాలా జాగ్రత్తగా పకడ్బందీగా ,ఆన్లైన్ ప్రక్రియ ను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో రాజకీయ పక్షాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తొలగించిన ఓటర్లకు సజావుగా నోటీసులు పంపించే ప్రక్రియ సాగుతోందని ముఖ్యంగా మృతి చెందిన ఓటర్లకు సంబంధించి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పొందడం లేదా పంచనామా నిర్వహించి ఓట్లను తొలగించడం ఆన్లైన్ ద్వారా చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 74 వేల ఓటర్లను తొలగించడం జరిగిందన్నారు. పార్టీల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు అర్బన్ ప్రాంతాల్లో మరో రెండు రోజులు బి.ఎల్.ఓ లు బి.ఎల్.ఏ లతో కలసి డోర్ టు డోర్ వెరిఫికేషన్ చేయడానికి అంగీకరించారు. అదే విధంగా తొలగించిన ఓట్లకు కారణాలను నియోజకవర్గం వారీగా ఒక ఎక్సెల్ షీట్ లో బి.ఎల్.ఏ లకు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ గణపతి రావు, ఈఆర్ఓలు, ఈఏఆర్ ఓలు , పలు పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

వసతిగృహం, బస్సు సౌకర్యం లేక విద్యార్థుల ఇక్కట్లు

పట్టని అధికారులు, పాలకులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలంలో సోమలింగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల 2019 సంవత్సరంలో మండలానికి మంజూరు అయింది. అప్పటి నుండి ఇప్పటివరకు బస్సు సౌఖర్యం గాని వసతిసౌకర్యం కానీ లేక విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్నారు. అదే బస్సు సౌకర్యం ఉంటే బైరిపురం గర్భం,బుదరాయవలస గ్రామాల నుంచి సుమారుగా 60 లేక 70 మంది విద్యార్థులు కాలేజీలో జాయిన్ అవ్వడం అనేది జరుగుతుంది. ప్రస్తుతం జూనియర్ కళాశాలలో విద్యార్థులు సుమారుగా140 మంది ఉంటారని ప్రిన్సిపల్ చెప్పడం జరిగింది. మెరకముడిదాం మండలంలో చాలా వరకు ఉపాధి లేక నిరుపేద కుటుంబాలు ఉపాధి కోసం వలస వెళ్లడం అనేది జరుగుతుంది. పిల్లలని ఇంటి దగ్గర విడిచిపెట్టలేక తమతో తీసుకెళ్ల లేక తల్లిదండ్రులు ఇబ్బందికి గురవుతున్నారు. అదే వసతిగృహం ఉంటే విద్యార్థులను అక్కడే ఉంచి వలస వెళ్లే పరిస్థితి ఉండేది. పిల్లలను తీసుకుని వెళ్లలేక ఉపాధి లేక జీవనోపాధి కష్ట సాధ్యమవుతుందని కొన్ని కుటుంబాలు వాపోతున్నాయి. ఇలాంటి పరిస్థితులవల్ల బడిబయట పిల్లలు ఎక్కువ అవ్వడం జరుగు తుంది. ఇప్పటికైనా అధికారులు పాలకులు విద్యార్థులు తల్లిదండ్రుల మనోవేదన అర్థం చేసుకొని తగిన సౌకర్యాలు కల్పిస్తారని మండల ప్రజానీకం కోరుతున్నారు.

జి.జి.సి నిధులతో పనులు వేగవంతం చేయాలి

ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విడుదలైన నిధులతో గ్రామ సచివాలయంలో పనులను వేగవంతం చేయాలని శృంగవరపు కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సచివాలయాల్లో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తికాగా 11 సచివాలయాలకు సంబంధించి పనుల ప్రతిపాదనలు సిపిఓ కార్యాలయానికి పంపించడం జరిగిందన్నారు. మిగతా మూడు సచివాలయాలైన సింగరాయి, జాకేరు, వల్లంపూడిలో పనుల నిర్ధారణ కాకపోవడం వల్ల ఇంకా పనులు ప్రారంభించలేదన్నారు. అధికారులు చొరవ తీసుకొని పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను ఈనెల 15నాటికి ప్రారంభించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.పనులు ప్రారంభించడంలో ఏవైనా సమస్యలు ఉంటే డీసీసీబీ చైర్మన్,ఎంపీపీ దృష్టికి తీసుకురావాలని అప్పటికీ పరిష్కారం కాని యెడల తన దృష్టికి తీసుకురావాలన్నారు. అదేవిధంగా హౌసింగ్ కి సంబంధించి 2వ పేజ్ లో 656 దరఖాస్తులు పంపించడం జరిగిందన్నారు.ఇందులో జగనన్న కాలనీకి సంబంధించి 527 దరఖాస్తులు ఉన్నాయన్నారు. వేపాడ 90, బొద్దాం 180, ఆకుల సీతంపేట 54, అరిగిపాలెం 49 దరఖాస్తులు ఉన్నాయన్నాయని హౌసింగ్ డి.ఈ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చినరాము నాయుడు,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు,మండల పార్టీ అధ్యక్షుడు ముమ్ములూరి జగన్నాథం,జెసిఎస్ మండల ఇన్చార్జ్ భోజంకి శ్రీను,ఎంపీడీఓ పట్నాయక్,తహశీల్దార్ ప్రసన్నకుమార్,హౌసింగ్ డి.ఈ డి. శ్రీనివాసన్, ఏ.ఈ గంటా అప్పలనాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవి, పంచాయతీరాజ్ ఏఈ మహమ్మద్ ఆలీ,సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ కోట ఎన్‌హెచ్ 516 బి జాతీయ రహదారి సమస్య పరిష్కరించాలి : ఏఐకేఎస్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఎస్ కోట నియోజకవర్గంలో ఎన్‌హెచ్ 516 బి జాతీయ రహదారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పి రామకృష్ణ, దేగల అప్పలరాజు ఆధ్వర్యంలో గురువారం ఆర్డిఓ ఎం వి సూర్యకళకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి మద్దతు తెలియజేసినందుకు విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.కామేశ్వరరావు మాట్లాడుతూ ఎస్ కోట నియోజకవర్గం లో కొత్తవలస, ఎల్ కోట, వేపాడ తో పాటు మరికొన్ని గ్రామాలగుండా జాతీయ రహదారి బైపాస్ రోడ్డు పెందుర్తి బొడ్డవరం వరకు వేయడానికి గత నెల 24వ తేదీన మినిస్టరీ ఆఫ్ రోడ్ ట్రాన్స్పోర్ట్ అండ్ హైవేస్ నోటిఫికేషన్ ఇచ్చినట్లు పేపర్లో చూసి రైతులు అంతా ఆందోళన చెందుతున్నారన్నారు. దీనికి రైతులు ఇంటి యజమానులు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని. కనీసం గ్రామసభలు కూడా నిర్వహించ కుండా మెజార్టీ రైతులు ఆమోదం తీసుకోకుండా అభిప్రాయాలు తెలుసుకోకుండా నోటిఫికేషన్ ఇచ్చి 21రోజుల్లో అభ్యంతరాలు తెలియ చేయాలనడం సరైన పద్ధతి కాదన్నారు. రోడ్డు ఏఏ రెవెన్యూ గ్రామాలలో వెళుతున్నదని దానికి సంబంధించిన యజమాని యొక్క రెవెన్యూ సర్వేనెంబర్ ఎంత ఉన్నది తెలియకుండా వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా సమాధానాలు ఏ విధంగా తెలియజేస్తారని ప్రశ్నించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి రామకృష్ణ, దేగల అప్పలరాజు మాట్లాడుతూ అభివృద్ధికి మేము ఎన్నడూ వ్యతిరేకం కాదని ముందు ఆర్ అండ్ బి కి సంబంధించిన స్థలం ఎంత ఉందో తేల్చాలని రైతులు గృహ యజ మానులతో చర్చించకుండా నోటిఫికేషన్ ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామ సభలో నిర్వహించి జాతీయ రహదారిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో జి వెంకట్రావు, పి చిన్నారావు, వై వెంకట్రావు, ఎన్ సోమి నాయుడు, జి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లు మంజూరు

విశాలాంధ్ర-దత్తిరాజేరు : దత్తి గ్రామంలో నూతనంగా మంజూరైన 17 మంది సభ్యులకు మంజూరు కాగా 13మంది సభ్యులు కు వృద్ధాప్య, వితంతు పింఛన్లు గురువారం ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పల నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కడుబండి రమేష్ నాయుడు, వైసిపి నాయకులు తలారి రామస్వామి మాస్టారు, బోడసింగి సత్తిబాబు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలకు నిరసనగా జనసేన ధర్నా

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన

విశాలాంధ్ర-గజపతినగరం: నిరంతర విద్యుత్ కోతలకు నిరసనగా గురువారం మాజీ మంత్రి పడాల అరుణ జనసేన నాయకురాలు ఆధ్వర్యంలో గజపతినగరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా జరిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరంతర విద్యుత్ కోతలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంధాకారంలోకి నెట్టారని విద్యుత్ కోతలు పెరిగిన విద్యుత్ ఛార్జీలు కరెంటు బిల్లులతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించాలని నినాదాలు చేస్తూ పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఏఈ కృష్ణమూర్తికి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాధరావు చప్ప అప్పారావు సారధి అప్పలరాజు ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదాడ మోహన్ రావు పడాల శరత్ తాళ్లపూడి దుర్గ అజయ్ రామచంద్ర రాజు వర్మ రాజు మరియు జన సైనికులు పాల్గొన్నారు.

4వ వార్డులో మున్సిపల్ చైర్మన్ పర్యటన

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం 4వార్డు లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు అనంతరం చైర్మెన్ సావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఈ ప్రభుత్వం వచ్చి మా కౌన్సిల్ వచ్చి సుమారు 2 సంవత్సరాల 5 నెలల్లో 5 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసాం అని 4 వ వార్డ్ లో సుమారు 30 లక్షలు రూపాయలు వరకు అభివృద్ధి పనులకు గాను ఖర్చు చేసినట్లు తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మన ప్రభుత్వ కార్యక్రమంలో పర్యటించి ఆ వార్డులో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించుటకు పది లక్షల రూపాయలు శాంక్షన్ చేసి ప్రజలు చెప్పినటువంటి సమస్యలను ఇచ్చిన మాట ప్రకారం ఒక నెల రోజుల్లో ఆ పని చేసి పెట్టిన ఘనత మన ఎమ్మెల్యేది మరియు మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని చెప్పడం జరిగింది. అలానే పలు వీధుల్లో పర్యటించి ప్రజలు చెప్పినటువంటి సమస్యలను పరిష్కరిస్తామని వార్డులో ఉన్నటువంటి ప్రజలకు తెలిపారు..ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కౌన్సిలర్ తనయుడు అమర్ నాథ్ , మునిసిపల్ మేనేజర్ శివప్రసాద్ ,ఇంఛార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ శివ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సోమేష్ , రెవెన్యు ఆఫీసర్ ప్రసాద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ సేవాకేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పట్టణం లోని కమ్మవీధిలో ఉన్న ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సేవాకేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం రాత్రి వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా బెస్ట్ కృష్ణ వేషధారణ పోటీలను ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన అధిక సంఖ్యలో పిల్లలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు సందడి చేస్తూ ఆకట్టుకున్నారు. గెలుపొందిన పిల్లలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రాల జిల్లా ఇన్చార్జి రాజయోగిని సోదరి బికే అన్నపూర్ణ అక్కయ్య , సేవ కేంద్రం బాధ్యులు బీకే మాధురి అక్కయ్య , బీకే పరివారం తదితరులు పాల్గొన్నారు.

ఇకపై రేషన్ డిపోలపై విజి 'లెన్స్'

డిపో పరిధిలో 15మందితో పర్యవేక్షణ కమిటీ

ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్న పౌరసరఫరాల శాఖ

విశాలాంధ్ర-జామి: గ్రామాలలోనూ, పట్టణాలలోనూ రేషన్ డిపోలలో నిత్యవసర వస్తువులను సక్రమంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేసింది. కేంద్రం ఆలోచన మేరకు రాష్ట్రంలో పౌరసరఫరాల శాఖ తగిన ఏర్పాట్లు చేస్తోంది. వివరాల్లోకి వెళితే.. గతంలో మండలాలలోనూ, గ్రామాలలో ఆహార కమిటీలను ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం వాటి స్థానంలో విజిలెన్సు కమిటీలనపు త్వరలో ఏర్పాటు చేయనున్నారు. సరుకుల పంపిణీలలో పారదర్శకత ఉండాలనే ఆదేశాల మేరకు డిపోల పరిదిలో ఈవిజిలెన్సు కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. మండల ,డివిజన్, జిల్లా విజిలెన్సు కమిటీలతోపాటు గ్రామాలలో డిపో పరిదిలో ఒక కమిటీ ఏర్పాటు చేస్తున్నారు. పట్టణాల్లో వివిజన్ కార్పోరేటర్, గ్రామాలలో సర్పంచ్ అధ్యక్షతన ఈకమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఈకమిటీలో మొత్తం 15మంది ఉండగా విఆర్వో సభ్య కార్యదర్శిగా ఉంటారు. అలాగే ఇద్దరు డ్వాక్రా సభ్యులు, ఇద్దరు సామాజిక కార్యకర్తలు, ఐదుగురు కార్డు దారులు,ఐసీడీఎస్ సూపర్‌వైజర్, సిఎన్‌డీటీ, లేదా ఇన్స్‌పెక్టర్, దివ్యాంగుల నుంచి ఒకరు, సహాయ సాంఘిక సంక్షేమాధికారి, ఎండియూ ఆపరేటర్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈకమిటీలో ఉంటారు. మండల స్థాయిలో విజిలెన్సు కమిటీకి తహశీల్దార్ అధ్యక్షత వహిస్తారు. మండల కమిటీలో మొత్తం 21మంది ఉంటారు. కమిటీలు ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఏడాదిలో నాలుగుసార్లు సమావేశం కావాల్సి ఉంటుంది. డిపో కమిటీ సమావేశంలో ప్రధానంగా డిపో పరిదిలో కార్డు దారులకు సరుకులు పంపిణీ సక్రమంగా జరుగుతుందా లేదా అనే అంశంపై చర్చించడం జరుగుతుంది. మండల స్థాయి కమిటీలో డిపోల పనితీరు, డీలర్లు,ఎండీయూ అపరేటర్ల మధ్య సమన్వయంపై చర్చిస్తారు. ఈమేరకు పౌరసరఫరాల శాఖ అధికారులు డిపో, మండల స్థాయిలో కమిటీలకు ప్రతిపాదనలు సిద్దం చేస్తున్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-సీతానగరం: త్వరలో ప్రారంబించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంను గురువారం నిర్వహించారు. కొత్తగా ప్రారంభం చేయనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమనిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించగా చిలకలూరిపేట కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని పాల్గొని ఆమె కూడా పలు సూచనలు చేశారు. గ్రామాల్లోని మెరుగైన వైద్యచికిత్సలు,వైద్య సేవలు అందించేందుకు కొత్తగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కొత్తగా దీన్ని త్వరలోనే ప్రారంభం చేయడం జరుగుతుందని చెప్పారు. నలుగురు ప్రత్యేక వైద్య నిపుణులతో పాటు మహిళ డాక్టరు కూడా వచ్చి సేవలు అందిస్తారని చెప్పారు. గ్రామాల్లోని అన్నిశాఖల సిబ్బంది దీనిలో భాగస్వామ్యం కావాలని కోరారు. క్యాంపును పాటశాల ఆవరణలో ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు ఈవైద్య శిబిరాలపై చైతన్యం చేయాలనీ కోరారు. మండల, మున్సిపల్ అధికారులు ఈ క్యాంపులు విజయవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపిడిఓ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీ రమణ, సీతానగరం, పెదంకలం వైద్యులు శిరీష, రాధాకాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు : డిఐఒ

విశాలాంధ్ర-బెలగాం: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తాయని జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డా. టి.జగన్మోహన రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు జిల్లా కార్యాల యాల ప్రాంగణంలో కమ్యూనిటీ మేనేజ్డ్ ప్రకృతి వ్యవసాయం వారు ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రంలో ఆయన గురువారం పలు రకాల కూరగాయలను పరిశీలించి, వాటిని ఏ విధంగా సాగు చేస్తున్నారో అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న జీవన విధానంలో మనం తీసుకున్న ఆహారం ఆరోగ్యం పట్ల చాలా ప్రభావం చూపిస్తున్నదనీ, ముఖ్యంగా రసాయన ఎరువుల వాడకం అధికంగా ఉన్న ఆహార ఉత్పత్తులను ఎక్కువగా తీసుకోవడం వలన మానవాళి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతాయని, చాలా దీర్ఘకాలిక వ్యాధులకు మధ్య వయస్కులైన వారు కూడా గురవుతున్నారని, అంతేకాక దీర్ఘ కాలికంగా ఇటువంటి ఆహారం తీసుకోవడంవల్ల రసాయనాలు శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో నిక్షిప్తమై హానికర వ్యాధులకు దారితీస్తాయన్నారు. అదే ప్రకృతి వ్యవసాయ విధానంలో అయితే సేంద్రీయ ఎరువులు వాడకం వలన పంటల ఉత్పత్తుల్లో ఎటువంటి హానికర రసాయనాలు ఉండవని తద్వారా ఆహారంలో తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, రోగ నిరోధక శక్తి వృద్ధికి తోడ్పడతాయని హితవు పలికారు. అక్కడ పలురకాల కూరగాయలను కొనుగోలు చేసి, మిగతావారికి ప్రోత్సహించారు. ఆయన వెంట సిబ్బంది వై. యోగీశ్వరరెడ్డి, లీలారాణి తదితరులు ఉన్నారు.

కురుపాం లో గజరాజు హల్‌చల్

విశాలాంధ్ర-కురుపాం: ఏనుగులు గుంపు నుంచి తప్పిపోయిన ప్రమాదకరమైన ఒంటరి ఏనుగు(హరి) గురువారం మధ్యాహ్నం కురుపాం పరిసరాల్లో ఉన్నట్లు అటవీ అధికారులు గుర్తించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ ఏనుగు మూలిగూడ జంక్షన్ నుంచి కురుపాం వరకు తిరుగుతూ గ్రామస్తులందరినీ భయభ్రాంతులకు గురిచేసింది. ఎప్పుడు ఎక్కడ ఎవరి ప్రాణాలు తీస్తోందోనని ప్రజలు బిక్కుబిక్కుమంటూ తిరగాల్సిన పరిస్థితి. ప్రధాన రహదారిపై సంచారం మరింత భయం పుట్టించిందని అధికారులు ఏనుగును బంధించాలని కోరుతున్నారు.

తొలగించిన ప్రతీ ఓటు పరిశీలిస్తున్నాం : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో తొలగించిన ప్రతిఓటును పరిశీలించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు పునశ్చరణ కార్యక్రమంపై కలెక్టర్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తొలగించిన ప్రతి ఓటు పరిశీలించుటకు ప్రత్యేక అధికారులను నియమించామని, కలెక్టర్ స్థాయిలో స్వయంగా పరిశీలిస్తు న్నట్లు ఆయన చెప్పారు.జిల్లాలో ఇంటింటి ఓటరు విచారణ 0.48శాతం మాత్రమే పెండింగు ఉందన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 1,99,111 ఓటర్లు ఉండగా 926 మందిని, కురుపాం నియోజకవర్గంలో 1,87,120 ఓటర్లు ఉండగా 518 మందిని, పార్వతీపురం నియోజకవర్గంలో 1,87,815 ఓటర్లు ఉండగా 69 మందిని పరిశీలించాల్సి ఉందని తెలిపారు. సాలూరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1,99,295 ఓటర్లు ఉండగా 2164 మందిని పరిశీలించాల్సి ఉందని ఆయన తెలిపారు.ఇంటింటి విచారణలో 4622 మంది లేనట్లు (ఆబ్సెంట్) గుర్తించామని ఇందులోపాలకొండ నియోజకవర్గంలో 1747 మంది, కురుపాం నియోజకవర్గంలో 446 మంది, పార్వతీపురం నియోజకవర్గంలో 1131 మంది, సాలూరు నియోజకవర్గంలో 1298 మంది ఉన్నారని చెప్పారు. 3213 మంది శాశ్వతంగా ఆయా గ్రామాల నుండి వెళ్లిపోయిన ఓటర్లగా గుర్తించామని, పాలకొండ నియోజకవర్గంలో 1722 మంది, కురుపాం నియోజకవర్గంలో 244 మంది, పార్వతీపురం నియోజకవర్గంలో 836 మంది, సాలూరు నియోజకవర్గంలో 411 మంది ఉన్నారన్నారు. 13,998 మంది ఓటర్లు మృతి చెందినట్లు గుర్తించగా అందులో పాలకొండ నియోజకవర్గంలో 4876 మంది, కురుపాం నియోజకవర్గంలో 2457 మంది, పార్వతీపురం నియోజకవర్గంలో 2824 మంది, సాలూరు నియోజకవర్గంలో 3841 మంది ఉన్నారన్నారు. 1862 డుప్లికేట్ ఓట్లు ఉన్నట్లు గుర్తించగా అందులో పాలకొండ నియోజకవర్గంలో 1051 మంది, కురుపాం నియోజకవర్గంలో 194 మంది, పార్వతీపురం నియోజకవర్గంలో 322 మంది, సాలూరు నియోజకవర్గంలో 295 మంది ఉన్నారన్నారు. జిల్లాలో మొత్తం దరఖాస్తులు 97928 అందగా అందులో పాలకొండ నియోజకవర్గంలో 34994, కురుపాం నియోజకవర్గంలో 29448, పార్వతీపురం నియోజకవర్గంలో 13272, సాలూరు నియోజకవర్గంలో 20214 ఉన్నాయని చెప్పారు. ఇందులో 1157 తిరస్కరించగా, 4698 అంగీకరించడం జరిగిందని, 31201 ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని, 60872 పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. ఫారం 6 క్రింద 17375 దరఖాస్తులు అందగా పాలకొండ నియోజకవర్గంలో 6075, కురుపాం నియోజకవర్గంలో 5698, పార్వతీపురం నియోజకవర్గంలో 2191, సాలూరు నియోజకవర్గంలో 3411 ఉన్నాయని చెప్పారు.ఫారం 7 క్రింద 19272 దరఖాస్తులు అందాయని ఆయన పేర్కొన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 9688, కురుపాం నియోజకవర్గంలో 4506, పార్వతీపురం నియోజకవర్గంలో 2097, సాలూరు నియోజకవర్గంలో 2981 ఉన్నాయని చెప్పారు.ఓటరు జాబితాలో దిద్దుబాటు కోసం ఫారం 8 క్రింద 61281 దరఖాస్తులు అందాయని ఆయన అన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 19231, కురుపాం నియోజకవర్గంలో 19244, పార్వతీపురం నియోజకవర్గంలో 8984, సాలూరు నియోజకవర్గంలో 13822 ఉన్నాయని చెప్పారు. ఏప్రిల్ 15 నుండి సెప్టెంబర్ 6 వరకు 5264 ఓట్లు చేర్చగా పాలకొండ నియోజకవర్గంలో 2191, కురుపాం నియోజకవర్గంలో 880, పార్వతీపురం నియోజకవర్గంలో 447, సాలూరు నియోజకవర్గంలో 1746 ఉన్నాయని చెప్పారు.2,111 ఓట్లు తొలగించడం జరిగిందన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 803, కురుపాం నియోజకవర్గంలో 1144, పార్వతీపురం నియోజకవర్గంలో 113, సాలూరు నియోజకవర్గంలో 51 ఉన్నాయని చెప్పారు.23,826 ఓటర్లకు చేర్పులు మార్పులు చేయడం జరిగిందన్నారు. పాలకొండ నియోజకవర్గంలో 11133, కురుపాం నియోజకవర్గంలో 1762, పార్వతీపురం నియోజకవర్గంలో 2597, సాలూరు నియోజకవర్గంలో 8334 ఉన్నాయని చెప్పారు.ఓటరు జాబితాలో తప్పులు గమనిస్తే దరఖాస్తు చేయవచ్చని, ఈ మేరకు ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీ చేసిందని ఆయన చెప్పారు. ఈసమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి పారిశర్ల అప్పారావు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి చంద్రమౌళి , వై. ఎస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి .శ్రీనివాసరావు, జనసేన పార్టీ ప్రతినిధి పైల.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాం వినతులపై సంతృప్తికర పరిష్కారం ధ్యేయం

జాయింట్ కలెక్టర్ గోవిందరావు

విశాలాంధ్ర-పార్వతీపురం : జగనన్నకు చెబుదాంలో వచ్చిన వినతులపై సంతృప్తికర పరిష్కారం ధ్యేయంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావుఅన్నారు. జగనన్నకు చెబుదాంపై జిల్లాస్థాయి కమిటి సమావేశం కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగింది. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లా స్థాయిలో సివిల్ వివాదాల కోసం అందే సమస్యలను మండల స్థాయి కమిటీకి సిఫారసు చేసి నిర్దేశిత సమయంలో పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా,మండలస్థాయి సమన్వయ కమిటీలు క్రమం తప్పకుండా సమావేశమై తదనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు,జిల్లా పంచాతీ అధికారి బి.సత్యనారాయణ, జిల్లా రిజిస్ట్రార్ ఎం.ఎస్.కె.పూర్ణచంద్, పార్వతీ పురం టౌన్ సిఐ పి వి వి ఎస్ ఎన్ కృష్ణారావు, డిసి ఆర్ బి ఎస్ ఐ డి.రవీంద్ర రాజు,మున్సిపల్ ఏఇ జె ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

15న పార్వతీపురంలో మినీ జాబ్ మేళా

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా డిప్లమో, డిగ్రీ, పీజీ అర్హత కలిగి, 18 నుండి 35 సంవత్సరాలు వయస్సు కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 15న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఏ.పి.ఎస్.ఎస్.డి.సి జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి యు.సాయికుమార్ తెలిపారు.15వ తేదీ ఉదయం 9 గంటల నుండి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కాలేజిలో మినీ జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మినీ జాబ్ మేళలో టెక్ మహీంద్రా ఆర్వాన సాఫ్ట్వేర్ సోలుషన్స్ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారని చెప్పారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత తమ వివరములను ఎ పి ఎస్ ఎస్‌డిసి వెబ్‌సైట్ లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్, జెరాక్స్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద హాజరు కావాలని ఆయన కోరారు. వివరాలకు 9182398325,7997299739 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

భారీ వర్షాలకు అతలాకుతలమైన పార్వతీపురం

జలమయమైన లోతట్టు ప్రాంతాలు

బాధిత కుటుంబాలకు పలువురు నాయకుల పరామర్శలు

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్/బెలగాం: పార్వతీపురం మన్యం జిల్లాలో గత రెండు రోజులుగా అన్ని మండలాల్లో కురుస్తున్న వర్షాలకు అన్ని ప్రాంతాలు జలమయంమయ్యాయి. పార్వతీపురం జిల్లా కేంద్రంలో పట్టణంలోని అన్నివీధులు నీటితో నిండిపోయాయి. లోతట్టు ప్రాంతాలలో ఇళ్ళల్లోకి నీరు చేరింది. అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు,అధికారులు సుడిగాలి పర్యటన చేసి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.

పరిశ్రమలకు పవర్ కట్ ఎత్తివేత : ఎస్ఈ లక్ష్మణరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పరిశ్రమలకు విధించిన పవర్ కట్ నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు,విద్యుత్ పునరుద్ధరణ మెరుగుపడినందున పరిశ్రమలు యథావిధిగా విద్యుత్ ను వినియోగించుకోవచ్చునని ఎపి ఈపిడీ సిఎల్ సూపరిండెంట్ ఇంజినీర్ ఎం.లక్ష్మణరావు గురువారం తెలిపారు. ఈ నెల 2 వ తేదిన పరిశ్రమలకు విద్యుత్ కోతలు అమలు చేస్తున్నట్లు ఇచ్చిన ఆదేశాలను తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందన్నారు.పరిశ్రమలు యథావిధిగా విద్యుత్ ను వినియోగించుకోవచ్చునని, విస్తారంగా వర్షాలు కురవడం వలన విద్యుత్ ఉత్పత్తి పెరగడం వల్ల పరిశ్రమలకు విధించిన పవర్ కట్ ను ఎత్తివేయడం జరిగిందని తెలిపారు.

శ్రీబంగారమ్మతల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ దంపతులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలం రేవళ్ళపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీబంగారమ్మతల్లి ఆలయంలో గురువారం జరిగిన విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, సుధారాజు దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జె.కృష్ణమ్మ, నాయకులు రామకృష్ణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీదార గంగమ్మ ఆలయంలో ఘనంగా దీపారాధన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణ ప్రజల ఇలవేల్పు, భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీదారగంగమ్మ అమ్మవారి ఆలయంలో దీపారాధన పూజలు అర్చకులు అగ్నిహోత్రం రాజగోపాలా చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దీపారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో పుణ్యగిరి దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ పాలమరశెట్టి రామకృష్ణ, ఉప సర్పంచ్ మోపాడ కుమార్, బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో కోళ్ల దంపతులు.
ఆర్ ఎస్ పేట ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని రామస్వామి పేటలో జరుగుతున్న కృష్ణాష్టమి వేడుకల్లో నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ దంపతులు గురువారం పాలు పంచుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ గొలగాని కృష్ణ మూర్తి పలువురు కార్యకర్తలు వారిని సాదరంగా ఆహ్వానించి కృష్ణుడి మందిరం వరకు తోడ్కొని వెళ్లారు. కోళ్ల దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు యలమల రమణ, పత్రి గోవిందరావు, శ్రీనివాసు, నాయుడు, వెంకటరావు, బర్నికాన అప్పలనాయుడు, వారాది ఎర్రునాయుడు, నాయకులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు సీతానగరంలో జగనన్నకు చెబుదాం ...

విశాలాంధ్ర-సీతానగరం: స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారంనాడు ఉదయం 10గంట లకు కలెక్టర్ నిషాంత్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, తహశీల్దార్ ఎన్వీ రమణలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఐటీడిఏ పీఓ విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు, ఆర్డీఓ హేమలతతో పాటు జిల్లాలోని అన్నిశాఖలఅధికారులు హాజరవుతారని తెలిపారు.మండల స్థాయిలో వారానికి రెండు రోజులు ప్రతీబుధవారం,శుక్రవారం నిర్వహించే స్పందనా మండలస్థాయిలో నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, మొదటిసారి సీతానగరం మండలంలోని నేడు జరుగనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు విచ్చేసి తమ గ్రీవెన్స్ లు తెలియజేసుకోవచ్చునని తెలిపారు. మండలస్థాయి అధికారులంతాకూడా తప్పనిసరిగా హాజరు కావాలని వారు కోరారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

ప్రజలకు సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు
ఎమ్మెల్యే అప్పలనర్సయ్య

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని, నూతన భవనాలలో కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో అటు ఉద్యోగులు, ఇటు ప్రజలు ఎంతో ఆనందంగా ఉంటున్నారని గజపతి నగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. గురువారం మండలం లోని తాండ్రంగి, వెంకటరాజుపాలెంలో సచివాలయాల నూతన భవనాలను, వెంకటరాజుపాలెంలో రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కన్నా నేడు జగన్మోహనరెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా నూతన సచివాలయ వ్యవస్థను సంపూర్ణంగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.కార్యక్రమంలో జెడ్పిటిసి గొర్లె సరయు, మండల పార్టీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, వైసీపీ నేతలు పాండ్రంకి సంజీవి, చలుమూరు సత్యారావు, గుడివాడ రాజేశ్వరరావు, కరక దశరధ్, జెసిఎస్ చైర్మన్ సీరెడ్డి చంద్రునాయుడు, యువజన నేతలు పిన్నింటి రవికుమార్, కంది నరసింగరావు, సర్పంచ్‌లు కరక వందన, చుక్క లక్ష్మితోపాటు పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు అందని మిద్యగా మారిన విద్య

- జగనన్న ఆశయానికి తూట్లు పొడుస్తున్న ఉపాధ్యాయులు
- పాఠశాలకు వెళ్లకుండా వాలంటీర్లచే హాజరు వేయిస్తున్న వైనం
- గిరిజన విద్యార్థులకు అందని పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారాలు
-పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర-వేపాడ: (స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు గడుస్తుంది. నాటి రాతియుగం నుండి నేడు ఆధునికయుగంలో పరిజ్ఞానంతో పెంపొందిన కంప్యూటర్ యుగంతో యావత్ ప్రపంచం ఎంతో దినదినాభివృద్ధి చెందుతుంది. అలాగే ఏ ప్రభుత్వాలు వచ్చిన విద్య అభివృద్ధి తోనే ఇటు గ్రామాలు అటు పట్టణాలతోపాటు రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని, తద్వారా నైపుణ్యత ద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఏ ప్రభుత్వ పాలకులైన విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పుకుంటున్న తరుణంలో కూడా విద్యాభివృద్ధికి నోచుకోని గిరిజన గ్రామాలు ఉన్నాయంటే నేటి పాలకులు చెబుతున్న మాటలకు వారు అనుసరిస్తున్న చేతలకు ఏ కోశానా సరితూగడం లేదని ముక్తకంఠంతో చెప్పవచ్చును.)...

గిరిజన విద్యార్థులకు పాఠాలుబోధిస్తున్న వాలంటీర్

మండలంలోని కరకవలస పంచాయతీ శివారు గ్రామమైన మారిక గిరిజన విద్యార్థులకు నేటికీ అందని మిథ్యాగా విద్య మారిందని చెప్పక తప్పదు. మండల విద్యా వనరుల కేంద్రంలో మారిక గిరిజన గ్రామంలో పాఠశాల ఉండి అక్కడ విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులుచే విద్య బోధిస్తున్నట్టు రికార్డులలో నమోదు చేసుకోవడమే తప్ప ఏ రోజైనా మారిక గిరిజన గ్రామానికి వెళ్లి ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య బోధిస్తున్న దాఖలాలు లేవు. మారిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు శ్రీకాంత్, రమేష్లు, మండల విద్యా వనరుల కేంద్రంలో తాము హాజరైనట్టు నమోదు

చేసుకోవడమే తప్ప మారిక గిరిజన పాఠశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులుగా కనిపించిన దాఖలాలు లేవని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ లోని పొందుపరిచిన అంశాల ప్రకారం షెడ్యూల్ తెగలకు సంబంధించి రిజర్వేషన్ ప్రకారం ప్రస్తుతం కరకవలస పంచాయతీకి గిరిజన మహిళ సర్పంచిగా ఉన్నప్పటికీ రాజ్యాంగం ప్రకారం గిరిజన విద్యార్థులకు విద్యా హక్కు చట్టం ప్రకారం దక్కాల్సిన విద్య నేటికీ కరువైందని చెప్పుకోవలసిన దుస్థితి నెలకుంది. గిరి శిఖర గ్రామమైన మారిక గిరిజన పాఠశాలలో 27మంది విద్యార్థులు విద్యనభ్యసస్తున్నట్లు రికార్డుల్లో ఉండగా పాత మారికలో 13 మంది కొత్త మారికలో 14 మంది విద్యార్థులు ఉండగా గిరిజన విద్యార్థులు విద్యను చెప్పాల్సిన ఉపాధ్యాయులు మారికకు వెళ్లకుండా అక్కడ స్థానికంగా ఉన్న పి.కుమార్ జి. బాబురావు అనే ఇద్దరు వాలంటీర్లను నియమించి వారికి నెలనెలా రూ.5వేలు చొప్పున ఉపాధ్యాయులే వారికి పారి తోషకం ఇచ్చి విద్య చెప్పిస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహార పదార్థాలు వారికి అందుతున్నాయా లేదా అన్న సంగతే వీరికి ఏ మాత్రం పట్టకపోగా ఉపాధ్యాయులిద్దరూ మండలంలో గల అందరి ఉపాధ్యాయుల వలె పాఠశాలలకు హాజరైనట్లు నమోదు చేయించుకోవడం తో పాటు ప్రభుత్వం నుండి వచ్చే నెల నెల జీతం అందిపుచ్చుకోవడంలో వారికి వారే సాటని అలాగే ఇటు ప్రభుత్వ ఆశయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారనడంలో ఏ మాత్రం సంకోచించాల్సిన పనిలేదు. అయితే ప్రస్తుత అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాడు నేడు నిధుల ద్వారా పాఠశాలల అభివృద్ధిపై దృష్టి సారించినప్పటికీ

గిరిశిఖర మారిక గ్రామంలో గల పాఠశాల నాడు హుదూద్ తుఫాను లో ఉన్న పాఠశాల పడిపోగా నాటి నుండి నేటివరకు మారిక గ్రామాల్లో గల గిరిజనుల ఇళ్లలో విద్యార్థులకు అక్కడ వాలెంటైర్లే విద్యా భ్యాసం చేయిస్తున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ వాలంటీర్లు వెళ్లకపోతే విద్యార్థులలో ఒకరు హచ్చులతో కూడిన బోర్డులో ఉన్న విద్యను పిల్లలకు చెప్పుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కాగా కరకవలస పంచాయతీకి 10 కి.మీ. దూరంలో వున్న మారిక గిరిజన పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు శ్రీకాంత్, రమేష్ లు కనీసం ఆరు నెలలకు ఒకసారైనా గిరిజన పాఠశాలను సందర్శించిన దాఖలాలు లేకపోయినా ఈ తతంగమంతా మండల విద్యా వనరుల శాఖ అధికారుల దృష్టిలో ఉన్నప్పటికీ నేటికీ ఏ విధమైన చర్యలు వారిపై తీర్చుకోక పోవడం వెనుక వీరు హస్తముందనే నిర్ధారణ ప్రత్యక్షంగా కనిపిస్తుంది. అలాగే మారిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, రమేష్‌కి విశాలాంధ్ర ఫోన్ చేసి మారిక పాఠశాల విద్యార్థులు విద్యా భ్యాసం హాజరుపై అలాగే మీరు విధిగా పాఠశాలకు హాజరవుతున్నారా అని వివరణ కోరగా మారిక పాఠశాలకు నూతన భవన నిర్మాణానికి స్థలం ఏర్పాటు విషయమై నేను విజయనగరం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఉన్నానని మా పాఠశాల డేటా గురించి మీకు చెప్పాల్సిన పనిలేదని పాఠశాలకు నేను విధిగా వెళ్లి హాజరవుతున్నానని, అలాగే పాఠశాలకు వెళ్లినా వెళ్లకపోయినా మీకు చెప్పాల్సిన అవసర లేదని నిర్లక్ష్యధోరణిగా సమాధానామిచ్చి ఫోన్ కట్ చేశారు. రమేష్ ఉపాధ్యాయుడికి ఫోన్ కాల్ చేయగా ఆయన స్పందించలేదు. ఈ విషయమై వేపాడ మండల విద్యా వనరుల శాఖ ఇన్చార్జి ఎంఈఓ శ్రీదేవిను వివరణ కోరగా పాఠశాల స్థలం ఏర్పాటు డీఈఓ ఆఫీస్‌లో ఆయన ఉండడం ఏంటని మండల ఎంఈఓ-2 బాల భాస్కరరావుని సంప్ర దించండని ఆమె చెప్పారు. ఈ విషయమై మండల ఎంఈఓ 2 బాల భాస్కరరావుని ఫోన్ చేసి వివరణ కోరగా నేను సెలవు పై ఉన్నానని తర్వాత మాట్లాడదామని ఫోన్ కట్ చేశారు.

పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యం
జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : దుర్మార్గపు వైసిపి ప్రభుత్వాన్ని పారద్రోలి పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా గద్దె నెక్కించడమే జన సైనికుల లక్ష్యమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. గురువారం స్థానిక జీఎస్ఆర్ హోటల్ ఏర్పాటుచేసిన కార్యక్రమం లో టీం పిడికిలి వాల్ పోస్టర్లను గురాన అయ్యలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ,ఆయన సేవాభావాన్ని, సేవాతత్పరతను, నిస్వార్ధంగా చేస్తున్న సేవలను ప్రజలకు వివరించి, పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. ప్రజల సమస్యల గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడుతుంటే సమాధానం చెప్పలేని వైకాపా నేతలు పవన్ మూడు పెళ్లిళ్ల గురించే ప్రతిసారీ మాట్లాడుతున్నారని తప్పుబట్టారు. పవన్ విడాకులు తీసుకొని మూడుపెళ్లిళ్లు చేసుకుంటే జగన్ కు వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. సీఎం స్థాయిని మరిచి జగన్ దిగజారి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ పరంగా ఎన్ని విమర్శలైనా చేయొచ్చని, కానీ తరచుగా వ్యక్తిగత విమర్శలు, దూషణలు చేయడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడడం సరికాదని హితవు పలికారు. ప్రతిపక్ష నేతలపై నిందలు వేయడం ఏంటని మండిపడ్డారు. రాజకీయంగా విమర్శించేందుకు ఏమీ లేనందునే పవన్‌పై వ్యక్తిగత విమర్శలకు జగన్, వైసీపీ నేతలు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జనం నుంచి పవన్ కళ్యాణ్ ని వేరుచేయడం అసాధ్య మన్నారు. రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ అధిక స్థానాలలో విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు ఎల్ .రవితేజ, రేగిడి లక్ష్మణరావు, కాటం అశ్విని, మాతా గాయిత్రి, సుంకరి వంశీ, వజ్రపు నవీన్ కుమార్, ఎమ్. పవన్ కుమార్, అడబాల వేంకటేష్, హిమంత్, కంది సురేష్, కోలగట్ల తేజ, పృథ్వీ భార్గవ్, మధు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ చేసిన ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు, కె.ఆర్.హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బి.కాంతారావు ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూ పూర్ణ జంక్షన్ వద్ద గురువారం పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది. బడుగు బలహీన వర్గాలు పేద వర్గాలు వారికి చేయూత అందించే క్రమంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కాంతారావు మాట్లాడుతూ, విద్యార్థి నాయకుడిగా ఉన్నటువంటి తనకు, ప్రజా సమస్యల మీద చేస్తున్నటువంటి పోరాటాన్ని గుర్తించి రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు పదవిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అప్పగించినందుకు కృతజ్ఞ తలు తెలిపారు. తనకు వస్తున్న జీతంలో కొంత భాగం పేద ప్రజల సేవకి ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. అందులో భాగంగానే గత కొద్ది నెలలుగా కె ఆర్ హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రీజినల్ కోఆర్డినేటర్ రెల్ల జానకిరామ్, విశాఖ జిల్లా అధ్యక్షులు నమ్మి లక్ష్మణ్, సంస్థ వలంటీర్స్ గణేష్ కుమార్, జగన్మోహన్, మాధవ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు
ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-వేపాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం 258వరోజు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నది లేనిది అడిగితెలుసుకున్నారు. ఇంకా అర్హులు మిగిలి ఉండి పథకాలు అందకుంటే తెలియ చెప్పాలని కోరారు. అలాగే ఇల్లులు కావాలన్న వారు కూడా పేర్లు చెప్పాలని సూచించారు. ప్రజలంతా తన కుటుంబీకులుగా భావించే ఏకైక ముఖ్యమంత్రి జగనన్నేనని అందుకే మీకు మంచి జరిగిందనిపిస్తేనే మీ బిడ్డగా భావించి ఓట్లేసి గెలిపించాలని కోరిన గొప్ప మనసున్న మారాజు సీఎం జగనన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా పొత్తులు ఏర్పాటు చేసుకొని పోటీకి వస్తున్న కుట్రదారులను ప్రజలు గుర్తించి జగనన్నకు అండగా నిలవాలన్నారు. సంక్షేమంతో పేద ప్రజలను ధనికులుగా చేయడమే కాకుండా విద్య ఆరోగ్యం రోడ్ల అభివృద్ధి పై కూడా దృష్టి సారించి ముందడుగు వేస్తున్న జగనన్నను వచ్చే ఎన్నికల్లో మరింత మెజారిటీ ఇచ్చి మరోసారి ముఖ్యమంత్రిని చేసే భాద్యత మన జగనన్న కుటుంబంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు, ఎంపీపీ దొగ్గ సత్య వంతుడు, ఏఎంసి ఛైర్పర్సన్ మూకల కస్తూరి,గ్రామ సర్పంచ్ నౌడు అరుణ, పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు గండి శ్రీరామ్మూర్తి, మండల వైసీపీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు,జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను,వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ కిలపర్తి మురళి,వైసీపీ నాయకులు గండి శ్రీరామ్మూర్తి, బోను బాబు, కణితి చంటి, కోళ్ల ఫార్మ్ త్రినాధ్,పంచాయతీ కార్యదర్శి మూర్తి,సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని సేవలు పూర్తి స్థాయిలో అందజేయాలి : డిఐఓ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం పట్టణ, గ్రామీణ అంగన్వాడీ సిబ్బందికి జిల్లా కార్యాలయాల సమావేశ భవనంలో ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఐదేళ్లలోపు పిల్లల ఆరోగ్య శ్రేయస్సుకై ఐసిడిఎస్ మరియు వైద్య శాఖల సిబ్బంది సమిష్టి కృషి అవసరమని పిల్లల ఆరోగ్యానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సేవలు పూర్తి స్థాయిలో అందజేయాలన్నారు. పిల్లల్లో రక్తహీనత నివారించడం చాలా ఆవశ్యకమని వారానికి రెండు సార్లు ఐరన్ సిరప్స్ వేయించాలన్నారు. అదేవిధంగా పిల్లలు వారి వయస్సుకు తగ్గట్టుగా బరువు, ఎత్తు తదితర అంశాలను పక్కాగా సరిచూడటం ద్వారా పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించవచ్చని, వీరిని జిల్లా ఆసుపత్రిలో ఎన్ఆర్‌సి కేంద్రాల్లో చేర్చాలని సూచించారు. మాతాశిశు సంరక్షణ కార్డును డాక్టర్ జగన్మోహనరావు వారికి చూపిస్తూ పిల్లల ఎదుగుదలకు సంబంధించిన అంశాలను ఇందులో చిత్రాల రూపంలో స్పష్టంగా పొందుపర్చారని, తల్లిదండ్రుల సమావేశం జరిపేటప్పుడు వీటన్నిటినీ వివరించాలని సూచించారు. గర్భిణీలు పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని, ప్రతి నెలా వారి బరువులను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ శాఖ అధికారులు, సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఆర్థిక క్రమశిక్షణతో ఆర్థికంగా బలోపేతం
వైస్సార్ క్రాంతిపథం ఏరియా కో-ఆర్డినేటర్ ఆదయ్య

విశాలాంధ్ర-వేపాడ: మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం ద్వారా కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని వైస్సార్ క్రాంతిపథం ఏరియా కో ఆర్డినేటర్ ఎన్ ఆదయ్య అన్నారు. మండల కేంద్రం వేపాడలోని వైస్సార్ క్రాంతి పథం సమావేశం మందిరంలో గురువారం ఆర్థిక నిర్వహణపై రెండు రోజులు పాటు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సమాఖ్యలోని స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామ సంఘాలు మండల సమాఖ్యలు ఆర్థిక బలోపేతానికి క్రమశిక్షణ తప్పనిసరన్నారు.అలాగే ఆర్థిక లావాదేవీల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు అంతర్గత ఆడిట్ నిర్వహించుకోవాలన్నారు. సంఘాల ద్వారా రుణాలు తీసుకొని క్రమం తప్పకుండా చెల్లించి సంఘసభ్యులు వారి యొక్క జీవన విధానాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. తద్వారా కుటుంబ ఆర్థిక వ్యవస్థలో మహిళలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అన్ని గ్రామ సంఘాల సహాయకులు, గ్రామ సంఘాల అధ్యక్షులు, ఏపీఎం రొంగలి శ్రీనివాసరావు, సీసీలు కృష్ణ, సత్యం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే పనుల్లో జాప్యం తగదు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో రీసర్వే పనులలో జాప్యంతగదని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు.గురువారం కలెక్టరు కార్యాలయం నుండి కమీషనర్ సర్వే, పంచాయత్ రాజ్, సెటిల్మెంట్స్ మరియు ల్యాండ్ రికార్డ్స్ మరియు సిద్ధార్థ్ జైన్,సి.సి.ఎల్.ఎ. స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిద్ధార్థ్ జైన్ జిల్లా కలెక్టర్లు, జాయింటు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీసర్వేపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ రీసర్వే పనులు సకాలంలో పూర్తిచేసి, సరిహద్దురాళ్ల ప్లాం టేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు . సమీక్షా లో రీసర్వే, తహ శీల్దారు లాగిన్లో పెండింగు, అసైన్డ్ భూముల గుర్తింపు, ఫైనల్ ఆర్.ఒ.ఆర్., స్టోన్ ప్లాంటేషను తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టరు నిశాంత్ కుమార్, జేసీ ఆర్. గోవిందరావు, సర్వే అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధ్యం
మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధ్యమని మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర అన్నారు. ఎస్.కోట మండలం, సంతగయిరమ్మపేట గ్రామంలో పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించారు. 6వ వారం పొలంబడి కార్యక్రమంలో ఏవో రవీంద్ర మాట్లాడుతూ ఇష్టానుసారంగా ఎరువులు, పురుగు మందులు వాడటం వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువని హెచ్చరించారు. పురుగుమందులు మితిమీరితే వరి పంటకు మేలు చేసే మిత్ర పురుగులు నాశనమవుతాయని స్పష్టం చేశారు. రైతు గ్రూపులు సేకరించిన కీటకాలను చార్టు మీద మిత్ర, శత్రు పురుగులుగా విభజించి మిత్ర కీటకాలను ఏ విధంగా భద్రపర్చాలో అవగాహన కల్పించారు. ఈ పొలంబడి కార్యక్రమంలో వీఏఏలు రవి, వివేక్, భాస్కర్, రైతులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

రూ.20లక్షలతో శ్రీవేంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధి

విశాలాంధ్ర-జామి: భీమసింగి సహకార చక్కెర కర్మాగారం ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటే శ్వర కళ్యాణ మండపంను అభి వృద్ధి చేసేందుకు కృషి చేయాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య సూచించారు. శ్రీ కళ్యాణ వేంకటేశ్వరఆలయకమిటీ సమావేశం గురువారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంభందించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శక్తిమేర కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రధానంగా కళ్యాణమండపంను మరింత అభివృద్ధి చేయాలని అందుకు రూ.20 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేసారు. అలాగే దాతల నుంచి విరాళాలను సేకరించాలని నిర్ణయించారు. ఆలయ అర్చకుల వేతనాలను పెంచేందుకు కమిటీ సుముఖత వ్యక్తం చేసింది. ఈకమిటీ సమావేశంలో కమిటీ సభ్యులు అల్లు పద్మ, పాండ్రంకి సంజీవి, ఫణిరాజు, తోట మధు తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పాలకొండ: పట్టణ పరిధిలో పలు వీధుల్లో కృష్ణాష్టమి జన్మ దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఇంటిలో కృష్ణుడు చిత్రపటాలు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్ర వేళలలో యువకులు ఉట్టిని కొట్టే కార్యక్రమం వేడుకగా నిర్వహించారు. పట్టణ పరిధి లో ఉన్న పలు ఆలయాలు రామాలయం, సీతారామ స్వామి ఆలయం, కోటదుర్గమ్మ తల్లి ఆలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి.

పీఎం విశ్వకర్మ యోజనతో కులవృత్తుల వారికి ఆర్థిక స్వావలంబన

రిజిస్ట్రేషన్, లబ్ధిదారుల గుర్తింపుపై అధికారులతో కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష
లిఅర్హత కలిగిన వారంతా సద్వియోగం చేసుకొని, మెరుగైన ఉపాధి పొందాలని సూచన

విశాలాంధ్ర-విజయనగరం: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా సంప్రదాయ కుల వృత్తులు, హస్తకళాకారులకు ఆర్థిక స్వావలంబన లభిస్తుందని.. అర్హులందరికీ ఫలాలు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ ఆదేశించారు. వృత్తి నైపుణ్యం పెంచి న్యాయమైన ఉపాధి పొందేందుకు ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం దోహదం చేస్తుందని కావున జిల్లాలోని అర్హత కలిగిన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని న్యాయమైన ఉపాధి పొందాలని కలెక్టర్ సూచించారు. గురువారం తన ఛాంబర్లో జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో పథకం అమలు, కలిగే ప్రయోజనాలు, అర్హుల గుర్తింపు, శిక్షణ తదితర అంశాలపై సమీక్షించారు. స్థానిక సచివాలయాలు, కామన్ సర్వీస్ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేయాలని పరిశ్రమల శాఖ అధికారులకు సూచించారు. వీలైనంత మంది అర్హులను పథకంలో చేరేలా ప్రణాళికాయుత కృషి చేయాలని చెప్పారు. సమీక్షలో భాగంగా విశ్వకర్మ పథకం తాలూక ప్రయోజనాలను, అర్హత ప్రమాణాలను జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్. పాపారావు కలెక్టర్ కు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన వడ్రంగి, పడవల తయారీ, కవచాలు తయారీ, కమ్మరి, కుమ్మరి, తాళాలు, ఇతర పనిముట్లు తయారు చేసేవారు, స్వర్ణకారులు, శిల్పకారులు, చర్మకారులు, చెప్పులు తయారు చేయువారు, తాపీమేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపుర్లు, బొమ్మలు, ఇతర ఆట వస్తువులు తయారు చేసేవారు, క్షరకులు, పూలదండలు తయారు చేసేవారు, రజకులు, దర్జీలు, చేపల వలల తయారు చేసేవారు అర్హులని పేర్కొన్నారు. మొబైల్ ఫోనుకు లింకైన ఆధార్ కార్డు సాయంతో స్థానిక సచివాలయం లేదా కామన్ సర్వీసెస్ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు. కుటుంబంలో ఒక్కరికే అవకాశం ఉంటుందని అన్ని అర్హతలు సరిపోయినట్లయితే విశ్వకర్మ సర్టిఫికేట్ అందజేస్తామని అలా పొందిన వారికి ఐదు రోజుల పాటు ఉచిత శిక్షణ ఉంటుందని, శిక్షణ సమయంలో రూ.500 భృతితో పాటు రూ.15,000 విలువ కలిగిన టూల్ కిట్ అందజేస్తామని వివరించారు. ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న వారికి రూ.1లక్ష బ్యాంకు లోను ఐదు శాతం వడ్డీపై పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 15 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ పొందిన వారికి ఐదు శాతం వడ్డీపై రూ.2 లక్షల రుణ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. మొదటి విడత రుణం 18 నెలల్లో, రెండో విడత రుణం 30 నెలల్లో తీర్చాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రాయితీ పథకాలు పొందిన వారు అనర్హులని పరిశ్రమల శాఖ జీఎం స్పష్టం చేశారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జీఎం ఆర్. పాపారావు, మెప్మా పీడీ సుధాకర్, జడ్పీ సీఈవో రాజ్ కుమార్, డీపీవో శ్రీధర్ రాజా, స్కిల్ డెవలప్మెంట్ అధికారి గోవిందరావు, మున్సిపల్ కమిషనర్లు, డీఆర్డీఏ, మత్స్యశాఖ, బ్యాంకు అధికారులు, పరిశ్రమల శాఖ ఐపీవోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కన్నంనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మాజీఎమ్మెల్యే చిరంజీవులు



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట గ్రామంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల కన్నం నాయుడు అకాల మరణం చెందిన సమాచారాన్ని తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కన్నంనాయుడు గురువారం ఉదయం మరణించారు. ఆయన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసి మంచి సేవలు అందిం చారని చిరంజీవులు తెలిపారు. ఆయనతోపాటు మాజీ సర్పంచ్ వంజరాపు గుంపస్వామి, మరియు సీతానగరం మండల క్లస్టర్ ఇంచార్జి బొమ్మినాయుని లక్ష్మణరావు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వైవి సుబ్బారెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే జయమణి

విశాలాంధ్ర-సీతానగరం: ఉత్తరాంధ్ర వైసీపీ పరిశీలకులు వైవి సుబ్బారెడ్డిని విశాఖ క్యాంప్ ఆఫీసులో పార్వతీ పురం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు సవరపు జయమణి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందజేసారు. నియోజక వర్గంలో పార్టీ గూర్చి వివరించామని తెలిపారు. ఆమెతోపాటు సవరపు రామారావు, మాధవ పాల్గొన్నారు.

మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకరోజు నిర్వహణ

హాజరు కానున్న జిల్లాస్థాయి అధికారులు

ఈనెల 13 నుంచి జిల్లాలో ప్రారంభం

సమస్యల పరిష్కారానికై వినియోగించుకోవాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం ప్రజా వినతుల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి వెల్లడించారు. జిల్లా అధికారులతో పాటు మండల స్థాయి అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని జగనన్నకు చెబుదాంలో ప్రజల నుంచి అందిన వినతులను పరిష్కరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలో ఈనెల 13న మొదలై ప్రతి బుధ, శుక్రవారాల్లో మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా మండలాల్లో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహశీల్దార్లు అవసరమైన ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. లిమండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు సెప్టెంబరు 13న రాజాం, 15న బొబ్బిలి, 20న ఎస్.కోట, 22న నెల్లిమర్ల, 27న గజపతినగరం, 29న చీపురుపల్లిలో ఆయా మండల ప్రజాపరిషత్ ప్రాంగణాల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయా మండలాల ప్రజలంతా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని తమ వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం కోసం వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ఘనంగా శ్రీ కృష్ణాలయం ప్రథమ వార్షికోత్సవం

అన్నసమారాధనలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు

ఉర్రూతలూగించిన భజనా కార్యక్రమం

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రం వేపాడలోని శ్రీగోపాల కృష్ణ యాదవ యు వజన సేవాసంఘం ఆధ్వర్యంలో శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీగోపాల కృష్ణాలయంలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరపగా గురువారం ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో భాగంగాబుధవారం రాత్రి ఉట్టి కొట్టే ఉత్సవం ఏర్పాటు చేయగా చిన్నారులు కృష్ణుడి వేషధారణలో ఉట్టిని కొట్టే సన్నివేశం రసవత్తరంగా జరిపారు. అలాగే డాన్స్ బేబీ డాన్స్ నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే కొత్తవలసకు చెందిన బయటో భజన కార్యక్రమం గురువారం భక్తిరసమయంగా జరిపారు.మధ్యాహ్నం 12గంటల నుంచి ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధనలో వేపాడ వల్లంపూడి జంట గ్రామాల ప్రజలతో పాటు సమీపంలోని ప్రభుత్వ కార్యాలయాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చి అ న్న ప్ర సా దా ల ను

నేడు సీతానగరంలో జగనన్నకు చెబుదాం

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర -బెలగాం: మండలా లలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సీతా నగరంలో నిర్వహిస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధ, శుక్ర వారాల్లో జిల్లా కలెక్టర్ స్థాయిలో మండలాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరు అవుతారని ఆయన అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని ఆయన చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని సీతానగరం మండల ప్రజలు తమ సమస్యలను తెలియజేయ వచ్చని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో మండలాల్లో నిర్వహించే మొట్ట మొదటి జగనన్నకు చెబుదాం కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈనెల 14 లేదా 15వ తేదీలలో సీఎం జిల్లా పర్యటన

వైద్య కళాశాల ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా ప్రజల చిరకాల కోరికైన ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రానున్నారని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి తెలిపారు. ఈ నెల 14 లేదా 15వ తేదీన సీఎం పర్యటన ఉంటుందని వెల్లడించారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను చేస్తున్నట్లు వివరించారు. సీఎం పర్యటన నేపథ్యంలో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గురువారం విజయనగరంలోని తన నివాసం వద్ద ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. 40 ఏళ్ల విజయనగరం జిల్లా చరిత్రలో ఈ ప్రాంత అభివృద్ధిని గత పాలకులు ఎవ్వరూ పట్టించుకోలేదని గుర్తు చేశారు. వెనుకబడిన ఈ ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకు వెళ్లాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అందులో భాగంగానే కొద్ది రోజుల క్రితం భోగాపురం వద్ద అంతర్జాతీయ విమానాశ్రయానికి శంకుస్థాపన చేశారని, ఇటీవలే ఉమ్మడి విజయనగరం జిల్లా పరిధిలో గిరిజన విశ్వవిద్యాలయానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. వీటితోపాటు జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేయడమే కాక, నేడు తరగతులనూ ప్రారంభించుకున్నామని వివరించారు. విజయనగరం నియోజకవర్గ పరిధిలోని గాజులరేగ వద్ద నిర్మిస్తున్న వైద్య కళాశాలను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సమీపంలోనే బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విజయనగరం జిల్లా అంటే ముఖ్యమంత్రి కి ప్రత్యేక అభిమానం ఉందని గుర్తు చేశారు. విద్య, వైద్యానికి ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. గిరిజన వర్సిటీ, జేఎన్టీయూ స్థాయి పెంపు, వైద్య కళాశాల మంజూరు ఇందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభమైతే ఇక్కడే అత్యాధునిక వైద్య సేవలు అందుతాయని, స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. పేదవారికి ఎంతగానో ఇది ఉపయోగపడుతుందన్నారు. విజయనగరం నియోజకవర్గానికి గతంలో విద్యాదీవెన పథకం ప్రారంభోత్సవం సందర్భంలోనూ, గుంకలాంలో జగనన్న లేఅవుట్ ప్రారంభానికి ముఖ్యమంత్రి విచ్చేశారని.. ప్రస్తుతం మూడోసారి రానున్నారని తెలిపారు. ఆయన పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ క్యాడర్ ను సమాయత్తం చేస్తున్నామని కోలగట్ల తెలిపారు.

ప్రధానమంత్రి ఉపాధి కల్పన ద్వారా కుట్టుమిషన్లకు రాయితీ రుణాలు

విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరంలో మండల సమైక్య కార్యాలయంలో గురువారం కుట్టు శిక్షణకు సంబంధించి మొదటి రెండవ బ్యాచ్లకు సంబంధించి శిక్షణ తీసుకున్న 60 మంది మహిళలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారత్ డైనమిక్ లిమిటెడ్ హైదరాబాద్ నుండి ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీనివాసులు హెచ్ఆర్ పరిపాలన ఎస్ సత్యనారాయణ హాజరై మహిళలు ఉద్యోగ ఆధారిత నైపుణ్య కుట్టు శిక్షణ ఏ విధంగా ఉపయోగపడుతుందో రెండు బ్యాచ్ మహిళలకు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మొదటి బ్యాచ్ లో శిక్షణ తీసుకున్న బాసి సంధ్య ఎం వెంకటాపురం వారు మాట్లాడుతూ ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని సొంతగా ఇక్కడ శిక్షణ తీసుకున్న మొదటి బ్యాచ్ ఐదుగురు మహిళలతో మెంటాడ రోడ్డులో షాపు పెట్టడం జరిగిందని దీనివల్ల ఆదాయం వస్తుందని అన్నారు. మాకు మీ ద్వారా ప్రొడక్షన్ సెంటర్ మంజూరు చేస్తే ఇక్కడ శిక్షణ తీసుకున్న 60 మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ ఇంకా మెరుగ్గా ఉండాలంటే ఏమి చేస్తే బాగుంటుందో అని అడగ్గా ఈ వర్క్ తో పాటు వర్క్ నేర్పిస్తే బాగుంటుందని దానికి కూడా గిరాకీ ఉంటుందని అన్నారు. ఈ శిక్షణ ద్వారా తదుపరి మహిళలు మాట్లాడుతూ ఎవరి కాళ్ళ మీద వారు బతకడానికి ఆత్మవిశ్వాసం కలుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ వైకెపి విజయనగరం ఏ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పైకి రావాలని ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం ద్వారా కుట్టుమిషన్లను అవసరమైన రాయితీ రుణాలు తీసుకొని షాపులు వ్యక్తిగతంగా గాని గ్రూపులుగా గాని పెట్టుకోవాలని అన్నారు భారత్ డైనమిక్ లిమిటెడ్ వారి ఆర్థిక సహకారంతో జిల్లాలో 10 సెంటర్లు పెట్టి సుమారు 600 మందికి రెండు బ్యాచ్లుగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు అనంతరం శిక్షణ తీసుకున్న మహిళలు వారికి సాలువులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ప్రతినిధి రమేష్ జెడ్ ఎం మార్టిన్ లూథర్ ఏసి లక్ష్మీ నాయుడు ఏపిఎం జగదీష్ కుమార్ ఏపిఎం ఇందిరా దేవి ఏపిఎం ఎఫ్ఎసి సత్యవతి మరియు సీసీలు మాస్టర్ ట్రైనర్స్ విజయలక్ష్మి కర్రీ గౌరీ తదితరులు పాల్గొన్నారు.

జీవిత బీమా సంస్థ సేవలు అత్యుత్తమం

సీనియర్ న్యాయవాది మండా కామేశ్వరరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జీవిత బీమా (ఎల్ఐసీ) సంస్థ సేవలు అత్యుత్తమమైనవని సీనియర్ న్యాయవాది మండా కామేశ్వరరావు అన్నారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ భీమా వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ న్యాయవాది మండా కామేశ్వరరావు హాజర య్యారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలలో విజేతలకు, అలాగే భీమా సంస్థ ఏజెంట్లు, ఉద్యోగులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు సీనియర్ న్యాయవాది బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మండా కామేశ్వరరావు మాట్లాడుతూ ఎల్ఐసి విశిష్టత, గొప్పతనాన్ని వివరించారు. బ్రాంచ్ మేనేజర్ రాజు మాట్లాడుతూ ఎల్ఐసి సాధించిన ప్రగతిని, అలాగే రాబోయే కాలంలో సాధించబోయే లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగి మంథా సుబ్బారావు, ఏజెంట్లు, ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అప్పలరాజు వందన సమర్పణతో ముగిసింది.

కె.వెంకటాపురంలో వైయస్ఆర్ పొలంబడి కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని కె.వెంకటపురంలో గురువారం డాక్టరు వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని ఏఓ అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా పొలంబడి ప్రయోగాత్మక మడినందు పిలకలు కత్తిరింపు మరియు ఆకులతొలగింపు ప్రయోగం చేపట్టారు. దీంతోపాటు మడి నందు పక్షిస్థావరాలను పెట్టడం జరిగిందన్నారు. వీటివలన పొలంనందు పక్షులువాలి, పొలంలోఉన్న శత్రు పురుగులను మరియు వాటి లార్వాలను తినడం వలన పొలంలో వాటి ఉధృతి తగ్గి దిగుబడికి దోహదపడుతుందన్నారు. సాధారణంగా పక్షి స్థావరాలను పంట స్థితిని బట్టి పైరుకు ఒకఅడుగుఎత్తులో ఉండేటట్లు చూసుకోవాలని తెలియచేశారు.అదేవిధంగా పొలంబడి బ్లాక్ నందు పసుపుపళ్లెలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటివలన పొలంలో ఉండే కాండం తొలుచు పురుగు మరియు ఇతర శత్రు పురుగుల యొక్క మగపురుగులు వచ్చి ఆకర్షితులయ్యి ఈపళ్లాలకున్న బంకకు అంటుకొని ఉండిపోతాయన్నారు. వీటి వలన మగ పురుగుల నిష్పత్తి తగ్గి పిల్ల పురుగుల సంఖ్య తగ్గుతుంది మరియు పురుగు ఉధృతి తెలుసుకునుటకు ఉపయోగపడుతుందన్నారు. సాధారణంగా ఒక ఎకరం పొలంలో 10నుండి 15 పసుపు బంక పళ్లెలను పెట్టుకోవాలని తెలిపారు. పొలంబడిపొలం చుట్టూ గట్టుపైన బంతి మొక్కలను నాటడం జరిగిందన్నారు. ఈమొక్కలు పంటలకు రక్షక మరియు ఆకర్షక(ఎర) పంటలుగా ఉపయోగ పడతాయి. వీటి వలన పొలంలో ఉండే శత్రు పురుగులు మొదటిగా ఈ పంటలకు రావడం వలన మందు జాగ్రత్త చర్యలు తీసుకొనుటకు ఉపయోగపడి ఈ మొక్కల నుండి బంతి పూలు కూడా రైతులకి ఆర్థికంగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.అవినాష్ తో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, పొలంబడి రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

పని సర్దుబాటులో తిరిగి నిబంధనలకు విరుద్ధంగా జరిగిన వాటిని సవరణ చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మన్యం జిల్లాలో పని సర్దుబాటులో కొన్ని నిబంధలకు విరుద్ధంగా జరిగాయని, వీటిని సవరించాలని యుటీయస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. రమేష్, ఎస్. మురళీమోహన్ రావు డిమాండ్ చేశారు. తక్కువ రోల్ ఉన్న స్కూల్ నుండి పని సర్దుబాటు చేయకుండా ఎక్కువ రోల్ ఉన్న వాటి నుండి చేసారని, ఇది నిబంధనలకు విరుద్ధమని, అలా సీనియర్ విల్లింగ్ తీసుకోకుండా కొన్ని వేశారన్నారు. అలాగే సుమారు 80 కి.మీ దూరంలో డెప్యుటేషన్లు చేసారని, అర్హత లేని వారిని హైస్కూల్ కు పని సర్దుబాటు చేసారని, వికలాంగులు అని కూడా చూడకుండా, స్పవ్ జ్లకు దూరంగా సుమారు 70 కి.మీ వేసారని, వీటన్నింటిని సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

భార్య మృతిని తట్టుకోలేక భర్త పురుగులమందు తాగి ఆత్మహత్య

విశాలాంధ్ర-సీతానగరం: భార్య మృతిని జీర్ణించుకోలేక భర్త పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మండలంలోని కృష్ణరాయపురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు పరిశీలిస్తే కృష్ణరాయపురం గ్రామానికిచెందిన ఎర్ర సంగమ్మ (50)ఈనెల 4న అనారోగ్యంతో, పక్షవాతంతో బాధపడుతూ మృతిచెందినది.ఆమెకు గతనాలుగేళ్లుగా భర్త ఎర్ర బలరాంనాయుడు (60) దగ్గరుండి చేసిన సేవలను గ్రామస్తులంతా, కుటుంబ సభ్యులు కొనియాడారు. బార్యమృతిని తట్టుకోలేని భర్త బలరాంనాయుడు బార్య దహనసంస్కారాలు పూర్తయిన వెంటనే ఈనెల5న సాయంత్రం ఇంటివద్దనే పొలానికి తెచ్చి ఉంచిన గడ్డిమందును తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు చూసి పార్వతీపురం ఆసుపత్రికి తరలించారు. భార్యమృతిని జీర్ణించుకోలేక పురుగులమందు తాగినట్లు అతడు తెలిపారని కుటుంబసభ్యులు తెలిపారు. చికిత్సపొందుతూ బుదవారం రాత్రి 11గంటలసమయంలో మృతి చెందారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు.గురువారం పోస్ట్ మార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు మృత దేహాన్ని అప్పగించారు. మృతులకు ఇద్దరు మగపిల్లలు, ఒక అమ్మాయిఉండగా వారందరికీ పెళ్ళిళ్ళు అయ్యాయి. మగపిల్లలు ఉపాధి నిమిత్తం హైద్రాబాద్ లో ఉంటున్నారు. బార్యభర్తలు రెండు రోజుల వ్యవధిలో మృతిచెందడం గ్రామంలోను, కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. నేటి ఆధునిక కాలంలో ధనవంతుడు నుండి పేదవారి వరకు ఏఇంటిలో చూసిన తల్లిదండ్రులు ఇద్దరూ ఉండటమే తప్ప వారి పిల్లలు ఉద్యోగాలు రీత్యా, ఉపాధిరీత్యా దూర ప్రాంతాలలో ఉండటం స్పష్టంగా కనిపిస్తుంది. ఇదేసమయంలో ఉమ్మడి కుటుంబాలు కూడా నేడు ఎక్కడా కనిపించడం లేదన్నది గమనార్హం.

టీటీడీ ఆధ్వర్యంలో గోపూజ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో టిటిడి కళ్యాణ మండపం ఆవరణలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారం నిర్వహించారు ముందుగా గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం అధికారి జె శ్యాంసుందర్ మాట్లాడుతూ గోకులాష్టమి రోజున గోవులకు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తే సకల శుభాలు జరుగుతాయని, శ్రీకృష్ణ పరమాత్మ అనుగ్రహం లభిస్తుందని ప్రజలు విశ్వసిస్తారు అన్నారు గోపూజ నిర్వహిస్తే సకల దేవతలకు పూజలు చేసినట్టే అని, సకల దేవతారాధన ఫలం దక్కుతుందన్నారు కావున భక్తులంతా పండగ సమయంలోనే కాకుండా ప్రతిరోజు గోవులను పూజించడం ఎంతైనా మంచిదన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పివి నరసింహాచార్యులు అమ్మానాన్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జీ తిరుపతిరావు,ఎస్ రంగారావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కొత్త పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ప్రత్యేక సమావేశంలో కొత్త పింఛన్లను ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక జడ్పిటిసి గార తవుడులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 98% అమలు చేశామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకట్రావు వైసిపి నాయకులు మండల సురేష్ రేగ సురేష్ బెల్లాన త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు...

అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని 18వ డివిజన్లో వివిధ అభివృద్ధి పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభోత్సవాలు చేశారు. బుక్కా వీధి, నూతివీధి, హుకుంపేట ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి రహదారుల ప్రారంభించి ప్రజా వినియోగంలోకి తీసు కొచ్చారు. ఆయన రాకను పురస్కరించుకుని స్థానికులు, మహిళలు పెద్దఎత్తున ఘన స్వాగతం పలికారు. గజమాలలతో సత్కరించారు. ప్రారంభోత్సవాలు అనంతరం డిప్యూటీ మేయర్ లయ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ప్రాంతంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నారని గుర్తు చేశారు. గతంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో 18వ డివిజన్లో పర్యటి స్తున్న సందర్భంగా స్థానిక ప్రజల కోరిక మేరకు 28 లక్షల రూపా యలతో ఏర్పాటు చేసిన రహదారులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, గడపగడపకు కార్యక్రమం నిధులతో రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక కార్పొరేటర్ మీసాల రమాదేవి మాట్లాడుతూ తమ డివిజన్లో అనేక అభివృద్ధి కార్యక్ర మాలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేపట్టారన్నారు. సమస్య చెప్పిన వెంటనే వాటిని పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు ఇచ్చి తక్షణమే అభి మంజూరై ఏర్పాటయ్యే విధంగా ఆయన చూపుతున్న కృషి మరువ రానిదన్నారు. గతంలో తమ ప్రాంతంలో తాగునీటి అనేక ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం ఇంటింటికి కులాయి కనెక్షన్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపారన్నారు. మరోసారి శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామిని, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మరిన్ని మంచి ఫలితాలు లభించునని అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యురాలు పిల్లా పద్మావతి, మాజీ వైస్ చైర్ పర్సన్ లంక వరలక్ష్మి, జోనల్ ఇన్చార్జి కాళ్ళ సూరిబాబు, వైసీపీ నాయకులు పిల్ల రామకృష్ణ, డివిజన్ ఇంచార్జ్ దేశెట్టి మోహన్, లంక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అరసాడ లో సచివాలయ భవనం ఎమ్మెల్యేచే ప్రారంభం

పీహెచ్ సీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-వంగర : వంగర మండలం అరసాడ గ్రామంలో గ్రామ సచివాలయ భవనాన్ని రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ప్రారంభించారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలా ముఖ్యమంత్రి అభివృద్ధి పథం లో నడిపిస్తున్నారనిరాజాం శాసనసభ్యులు కంబాల జోగులు, శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ అన్నారు.ఆరోగ్యశ్రీ పథకం వార్షిక ఆదాయం రూ. 5,00,000 దాటని అన్ని వర్గాల వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది. వైద్యం ఖర్చు రూ1,000 దాటితే వైద్య ఖర్చు ప్రభుత్వమే ఉచిత వైద్యం చేయిస్తుందన్నారు. ఫీజురీయంబర్స్‌మెంట్ పథకం పేద విద్యార్థుల చదువుకు అయ్యే ఖర్చును పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు వసతి, భోజనం కోసం అదనంగా ఏటా రూ. 20 వేలు ప్రతి విద్యార్థికి ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఇస్తుందన్నారు. పేదలకు ఇళ్లుఈ పథకం ద్వారా ఇళ్ళ స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇళ్ళు ఇచ్చామన్నారు.అదేవిధంగా వైయస్ఆర్ ఆసరా, వైయస్సార్ చేయూత, సున్నా వడ్డీకే రుణాలు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. వైయస్సార్ చేయూత పథకం ద్వారా 45 సంవత్సరాలు నిండిన ప్రతి బిసి, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ల మహిళలకు అందజేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఉన్న పింఛన్ల అర్హత వయస్సు 60కి తగ్గించి చాలామందికి అందిస్తున్నామన్నారు. పిల్లలని బడికి పంపితే ప్రతి తల్లికి సంవత్సరానికి రూ.14,000 ఇస్తున్న ఘనత మా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దే నన్నారు.నాడు,నేడు పథకం వల్ల పాఠశాలలు అభివృద్ధి ఎంతో జరిగిందన్నారు. కార్యక్రమంలో వీరితో పాటు ఎంపీపీ ఉత్తరావల్లి సురేష్ ముఖర్జీ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణుని జీవితం అందరికీ ఆదర్శం : కోలగట్ల



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కృష్ణుని జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆయన చెప్పిన జీవిత సత్యాలను అందరూ అర్థం చేసుకుంటే జీవితంలో ఎటువంటి కష్టాలనైనా ఎదుర్కొనే శక్తి వస్తుందని చెప్పారు. కృష్ణ జన్మాష్టమి సందర్భంగా గాజులరేగలోని యాదవ వీధి, కొత్తపేట రాధాకృష్ణ కళ్యాణమండపంలో ఆయా యాదవ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా శ్రీకృష్ణ పరమాత్ముని దర్శించుకుని పూజలు జరిపారు. ఆలయ అర్చకులు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం కోలగట్ల మాట్లాడుతూ... శ్రీకృష్ణుడి అజరామ రమైన బోధనలు అన్ని తరాలకూ స్ఫూర్తిని కలిగి స్తాయని చెప్పారు. మన కర్తవ్యాన్ని నిజాయతీగా, చిత్తశుద్ధితో నిర్వర్తిం చడానికి ప్రేరణ నింపుతాయని తెలిపారు. దేవదేవుని కృపాకటాక్షాలు ప్రజలందరికీ అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో నగర డిప్యూటీ మేయర్ ముచ్చు లయ యాదవ్, ఫ్లోర్ లీడర్ రాజేష్, జోనల్ ఇన్చార్జులు ముద్దాడ మధు, బొద్దాన అప్పారావు, నాయకులు గదుల సత్యలత పాల్గొన్నారు.

మున్నా మైఖేల్ డాన్స్ అకాడమీలో..

విజయనగరం టౌన్: పట్టణంలోని మున్నా



మైఖేల్ డాన్స్ అకాడమీలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అకాడమీ డైరెక్టర్ మున్నా ఈ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అకాడమీలో ప్రతీ ఏడాదీ ముద్దుల కృష్ణయ్యలు, మురిపాల గోపెమ్మలు కాన్సెప్ట్‌తో పిల్లలను అలంకరింపజేసి బాల గోకులం పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణులు గోపెవ ్మలు పలు సినిమా పాటలకు నృత్యాలను చేసి శ్రీకృష్ణునికి నృత్య నీరాజనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నిలీష్, యషీక, ఇషానిక , రాజు, ధన్వి , రోహన్, తన్వి, ప్రదీప్ నైసీ, మనస్వి, జస్మిత , దుర్గా వన్షిక సింగ్, ఖుషి, హాసిని, రిత్విక్ ,సాయివైభవ్ లతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విజేతలకు మిఠాయిలు, బహుమతులు అందజేశారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

విజయనగరం : కృష్ణుని జీవితం నుంచి మానవాళి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉందని, ఆయన చేసిన పనుల్లో ఓ నిగూడార్థం కనిపిస్తుందని విజయనగరం జిల్లాటిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. కృష్ణ జన్మాష్టమి సందర్భంగా విజయనగరంలోని కొత్తపేట రాధాకృష్ణ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. శ్రీకృష్ణ పరమాత్ముని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. చిన్న వయసు నుంచే శ్రీకృష్ణుడు ఎన్నో అద్భుతాలు సృష్టించాడని చెప్పారు. తన జీవితం ద్వారా ఎంతోమందికి ఎన్నో పాఠాలు నేర్పాడని తెలిపారు. పరమాత్ముని దివ్య ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు ముద్దాడ మధు, ముచ్చు రామలింగం, సురేంద్ర, రవి సంతోష్,టిడిపి నాయకులు పైల బలరాం, ముల్లు రమణ, రెడ్డి లక్ష్మణ రావు, గవిడి నాగరాజు, మీసాల శ్రీధర్ నాయుడు, గంట్యాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి/ఎయిడ్స్ పై యువజన ఉత్సవం

ఈనెల 9న జిల్లా స్థాయి మారథాన్



విశాలాంధ్ర -బెలగాం: యువతలో హెచ్ఐవి/ ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు యువజన ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బగాది జగన్నాథరావు తెలిపారు. యువజన ఉత్సవ కార్యక్రమాల పోస్టర్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో గురువారం విడుదల చేశారు. యువతలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు యువజన ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించాలని భారత ప్రభుత్వ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం కింద మార్గదర్శకాలు విడుదల చేసిందని చెప్పారు. ఇందులో భాగంగా జూనియర్, డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో 5 కిలోమీటర్ల రెడ్ రన్-మారథాన్ ను నిర్వహిస్తున్నట్లు ఈ నెల 9వ తేదీ ఉదయం 6 గంటలకు పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మారథాన్ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలకు ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. బి.వాగ్దేవి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పి. బాలాజీ పాల్గొన్నారు.

రాహుల్ జోడో యాత్రకు సంఘీభావంగా పాదయాత్ర

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జోడో యాత్రకు సంఘీభావంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర ఎత్తు బ్రిడ్జ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ వద్దకు చేరుకొని కాంప్లెక్స్ మీదుగా అంబేద్కర్ జంక్షన్ వద్ద ముగిసింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా పాదయాత్ర ఇన్చార్జ్, ఏఐసీసీ సభ్యులు వెంకటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ జూడో యాత్ర ప్రారంభించి సంవత్సర కాలం ముగుస్తున్న సందర్భంగా ఆయనకు సంఘీభావంగా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు. రాహుల్ గాంధీ జూడో యాత్రలో భాగంగా రానున్న కాలంలో దేశ రాజకీయాలు పూర్తిగా మారుతాయిన్నారు. ప్రస్తుత ప్రజలంతా భారతీయ జనతా పార్టీ అవలంబిస్తున్న తీరకు వినుగు చెందారన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ప్రధానిగా రాహుల్ అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు సుంకరి సతీష్ కుమార్, రాష్ట్ర ట్రైనింగ్ సెల్ చైర్మన్ డోల శ్రీనివాస్, ఎం శ్రీనివాసరావు, జమ్ము ఆదినారాయణ, ఎస్ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.